క్లుప్తంగా

11 మంది వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న వలంటీర్లు

నిడదవోలు రూరల్: గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వలంటీర్ల ద్వారా పేదలకు మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామని తిమ్మరాజుపాలెం గ్రామ వలంటీర్లు స్పష్టం చేశారు. పింఛన్ల పంపిణీలో రాజకీయం చేసిన టీడీపీ, జనసేనలకు ప్రజలంతా బుద్ధి చెప్పాలన్నారు. తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన 11మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి కేవీ సుబ్బన్నకు అందజేశారు. ఈ ఎన్నికల్లో తామంతా సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడి విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

మే 3 నుంచి మీనానగరంలో ముత్యాలమ్మ జాతర

చాగల్లు: మీనానగరం గ్రామదేవత ముత్యాలమ్మ వారి జాతర వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారిని గురువారం రాత్రి పూరి గుడిసె నుంచి నడివీధిలోకి డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకొచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. ఈ సం దర్భంగా అమ్మవారికి ప్రతి ఆదివారం ప్రత్యేక పూజలు జరుగుతాయి. మే నెల 3, 4, 5 తేదీల్లో వైభవంగా జాతర నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

నేటి నుంచి విద్యార్థులకు వార్షిక పరీక్షలు

నల్లజర్ల: ఒకటి నుంచి 9వ తరగతి విద్యార్థులకు శనివారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకూ వార్షిక పరీక్షలు జరుగుతాయని ఎంఈఓ-1 వై.సత్యనారాయణ, ఎంఈఓ-2 భగవతి తెలిపారు. ఇందుకోసం విద్యాశాఖ అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్టు తెలిపారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 6,7,8 తరగతుల వారికి ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. 9వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకూ పరీక్ష జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రశ్నాపత్రాలు మండల విద్యావనరుల కేంద్రానికి చేరాయి.

బై లింగ్విష్ విధానంలో ప్రశ్నాపత్రం

సీబీఏ విధానంలో విద్యార్థులకు ఇచ్చే ప్రశ్నాపత్రం బై లింగ్విష్ విధానంలో (ద్విభాష) విధానంలో ఉంటుందన్నారు. ఇప్పటి వరకూ ఇంగ్లిషు మీడియం వారికి ఇంగ్లిష్‌లోను, తెలుగు మీడియం వారికి తెలుగులోనూ ప్రశ్నాపత్రం ఇచ్చేవారు. ఇప్పటికే పాఠ్య పుస్తకాలను బై లింగ్విష్ పద్ధతిలో ముద్రించారు. అదే విధానంలో ప్రశ్నా పత్రాలను కూడా బైలింగ్విష్ విధానంలో అందించనున్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

నిడదవోలు రూరల్: మండలంలోని గోపవరం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసినట్టు సమిశ్రగూడెం ఎస్సై ఎస్ఎన్‌వీవీ రమేష్ శుక్రవారం తెలిపారు. గోపవరం గ్రామానికి చెందిన అరేపల్లి కోట సత్యవేణి అనే మహిళను అరెస్టు చేసి, ఆమె వద్ద నుంచి 17 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై పేర్కొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

తాళ్లపూడి: మలకపల్లి గ్రామంలో శుక్రవారం మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు బియ్యం పంపిణీ చేశారు. 20 మంది పేదలు, వికలాంగ కుటుంబాలకు 15 కేజీల చొప్పున బియ్యం అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు వీటిని అందజేశారు.

బాబు హామీలన్నీ బూటకం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు రాజీవ్‌కృష్ణ తదితరులు

- ప్రజలను మరోసారి మభ్య పెట్టే యత్నం
- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ధ్వజం

కొవ్వూరు: సూపర్ సిక్స్ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు బూటకపు హామీలతో మోసగించేందుకు ప్రయత్నిస్తున్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రజాదరణ కోల్పోతోందనడానికి పట్టణంలో చంద్రబాబు గురువారం నిర్వహించిన ప్రజాగళం రోడ్ షోకు జన స్పందన లేకపోవడమే నిదర్శనం అన్నారు. ఇన్నాళ్లూ వలంటీర్ల వ్యవస్థను హేళన చేసిన చంద్రబాబు ఇప్పుడు తాను వలంటీర్లను కొనసాగిస్తానంటూ కొత్త రాగం అందుకున్నారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను చేరవేస్తున్నారన్నారు. కూటమి నేతలు ఇప్పుడు అధికార దాహం కోసం సూపర్ సిక్స్ పథకాలంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారని విమర్శించారు.

20 లక్షల ఉద్యోగాలు హాస్యాస్పదం

తాను అధికారంలోకి వస్తే ఏడాది 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తామంటూ చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే తలారి అన్నారు.

'జాబు రావాలంటే బాబు రావాలి' అంటూ ప్రచారం చేసుకుని 2014లో అధికారంలో వచ్చిన చంద్రబాబు ఎంత మందికి ఉద్యోగాలిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల మంది ఉద్యోగులంటే కేవలం రెండు లక్షల ఉద్యోగాలు ముఖ్యమంత్రి ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఇచ్చినవే అన్నారు. టీడీపీ హయాంలో ఏపీలో కేవలం రూ.35 వేల కోట్లను ఎస్సీల అభ్యున్నతికి ఖర్చు చేస్తే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.70 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపిస్తున్న చంద్రబాబు ఇప్పుడు ప్రజలకు ఆయనిస్తున్న ఇస్తున్న హామీల అమలుకు సొమ్ము ఎక్కడ నుంచి తెస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రాజీవ్‌కృష్ణ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని కాదని తనకు ఎందుకు ఓటు వేయాలో చెప్పలేని పరిస్థితుల్లో చంద్రబాబు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి కూడా విలేకరుల సమావేశంలో చంద్రబాబు తీరును తప్పుబట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గంధ శేషసాయి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, ఉప్పులూరి సూరిబాబు,కంతమణి రమేష్,గారపాటి శ్రీనివాస్, ముళ్లపూడి కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



వద్దూరు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్

పేదల కోసం పరితపించే నేత జగన్

- వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు
- ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరితో కలసి ఎన్నికల ప్రచారం

ఉండ్రాజవరం: పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ నిడదవోలు అసెంబ్లీ అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. మండలంలో వద్దూరు, సత్యవాడ గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఆ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌తో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు గ్రామాలకు వచ్చి చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ మరో అవకాశం ఇస్తే గ్రామాలను రెండింతల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, సర్పంచ్ రఘుమండ తేజశ్రీ శ్రీనివాసు, వేండ్ర రమేష్, సత్యవాడ సర్పంచ్ ఇందుకూరి దేవీభార్గవి, ఐవీఎస్ రాజు, సొసైటీ అధ్యక్షుడు పెనుమత్స సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనకు పట్టం కట్టాలి



అనంతపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న హోం మంత్రి తానేటి వనిత

- హోం మంత్రి తానేటి వనిత
- అనంతపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం

నల్లజర్ల: గత ఐదేళ్లు పారదర్శక పాలన అందించిన ముఖ్యమంత్రి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత విజ్ఞప్తి చేశారు. అనంతపల్లి గ్రామంలో శుక్రవారం మంత్రి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బంక జయలక్ష్మి అప్పారావు, ఉప సర్పంచ్ కలం సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు యడ్లపల్లి మార్త, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ప్రత్తి మురళీకృష్ణ , గ్రామ కమిటీ అధ్యక్షుడు జాదుల దుర్గారావు ఆధ్వర్యంలో ఈ ప్రచారం సాగింది. పార్టీ శ్రేణులతో కలసి వారంతా ఇందిర కాలనీ, శ్రీనివాసనగర్, కలం వారి బజారులలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత ఇంటింటికీ వెళ్లి, ప్రజలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, నాయకుడు కారుమంచి రమేష్, పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆచంట అనసూయ, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా లక్ష్మి, వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కుదిరిన క్వారీ లారీ కార్మికుల వేతన ఒప్పందం



దుద్దుకూరులో సమ్మె విరమించిన క్వారీ లారీ కార్మికులు

సమ్మె విరమించిన కార్మికులు

దేవరపల్లి: క్వారీల్లోని సింగిల్ లారీపై పనిచేస్తున్న కా ర్మికుల వేతన ఒప్పందం కుదిరింది. దీంతో 13 రోజులుగా చేస్తున్న సమ్మెను కార్మికులు విరమించారు. శుక్రవారం క్వారీ సింగిల్ లారీ యజమానులతో కార్మిక సంఘాల నేతలు జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయి. దాంతో సమ్మె విరమిస్తున్నట్టు కార్మిక సంఘం నాయకులు తెలిపారు. దేవరపల్లి మండలం గౌరీపట్నం, కొండగూడెం, దుద్దుకూరు, బందపురం, లక్ష్మీపురం, కొవ్వూరు మండలంలోని ఐ. పంగిడి, దేచర్ల గ్రామాల్లోని నల్లరాతి క్వారీల్లోని సింగిల్ లారీలపై సుమారు 700 మంది కార్మికులు డ్రైవర్లు, హెల్పర్లుగా పనిచేస్తున్నారు. వారికి ప్రతి మూడేళ్లకు ఒకసారి వేతన ఒప్పందం జరుగుతుంది. గత వేతన ఒప్పందం కాలపరిమితి ముగియడంతో నూతన వేతన ఒప్పందం చేయాలని యజమానులను డిమాండ్ చేశారు. అందుకు యజమానులు అంగీకరించకపోవడంతో కార్మికులు దేవరపల్లి మండలం దుద్దుకూరులో సమ్మె చేస్తున్నారు. శుక్రవారం జరిగిన చర్చల్లో గతంలో డ్రైవర్లకు చెల్లిస్తున్న నెలవారీ జీతంపై రూ.2000 పెంచి ఇవ్వడానికి, రోజుకు రూ. 20 చొప్పున బేటా పెంచడానికి, మూడేళ్ల పాటు ఒకే యజమాని దగ్గర పనిచేసిన కార్మికుడికి ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వడానికి యజమానులు అంగీకరించినట్టు ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఆకాష్ ఏడుకొండలు, పి. బాజీ, ఐఎఫ్‌టీయూ నాయకులు పి. నాగేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ నాయకులు దుర్గారావు, యజమానుల తరఫున ఎస్కే బాజీ, పెనుగొండ రాజు, బుల్లెట్ పోసి, పల్లి నాగరాజు, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ప్రాధాన్యం ఇచ్చిన పార్టీకే మద్దతు

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణారావు
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు, రాజీవ్ కృష్ణ, కోడూరి లకు సన్మానం



ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ శివరామకృష్ణలను సత్కరిస్తున్న బీసీ సంఘ నాయకుడు

కొవ్వూరు: సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు సముచితమైన స్థానం కల్పించిన రాజకీయ పార్టీకే తమ మద్దతు ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతా కృష్ణారావు పేర్కొన్నారు. పట్టణంలోని కృష్ణారావు స్వగృహంలో శుక్రవారం బీసీ సంఘం ముఖ్య ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎస్.రాజీవ్‌కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణలను కృష్ణారావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీసీలంతా వైఎస్సార్ సీపీ గెలుపునకు సహకరించాలని కోరారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఐదు అసెంబ్లీ స్థానాలుంటే, వాటిలో రెండు బీసీలకు కేటాయించడమే గాకుండా ఎంపీ స్థానాన్ని కూడా బీసీలకు వైఎస్సార్ సీపీ కేటాయించిందని ఎమ్మెల్యే వెంకట్రావు పేర్కొన్నారు. బీసీలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించిన వైఎస్సార్ సీపీకి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని రాజీవ్ కృష్ణ కోరారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా కార్యదర్శి ఏలూరి విజయలక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టా వీరబాబు, బొర్రా కృష్ణారావు, సర్పంచులు మట్టా వెంకట్రావు, మట్టా శ్రీనివాస్, ఆరేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వనితకు మద్దతుగా జీవీ ప్రచారం

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితకు మద్దతుగా మండలంలోని పల్లంట్ల గ్రామంలో ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు గన్నమని వెంకటేశ్వరరావు(జీవీ) శుక్రవారం సాయంత్రం ఆరు నుంచి రాత్రి 8 గంటల వరకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తానేటి వనిత, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అన్నివర్గాలకు మంచి జరగాలంటే మరలా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఆయన వివరించారు.ప్రచారంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కూచిపూడి గంగాధర్, సర్పంచ్ నూతలపాటి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు రాయుడు వెంకట్రావు, రామబ్రహ్మం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గన్నమని వెంకటేశ్వరరావు (జీవీ) తదితరులు

పది తరాలు గర్వంగా చెప్పుకునేలా పాలన



ప్రక్కిలంకలో ముస్లింలను, యువతను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- ప్రక్కిలంకలో ప్రజాశీర్వాద యాత్ర

తాళ్లపూడి: రాష్ట్ర చరిత్రలో పది తరాల పాటు తలెత్తుకుని చెప్పుకునేలా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగించారని వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. ప్రక్కిలంక గ్రామంలో శుక్రవారం సర్పంచ్ యాళ్ల స్వప్న, పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు యాళ్ల బాబూరావు ఆధ్వర్యంలో తలారి వెంకట్రావు ప్రజాశీర్వాద యాత్ర నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలసి తలారి గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, పార్టీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, సర్పంచులు కొమ్మిరెడ్డి పరశురామారావు, నామా శ్రీనివాస్, గండి రాంబాబు, గూడా విజయరాజు, కుంటముక్కల కేశవనారాయణ, పోశిన శ్రీకృష్ణదేవరాయలు, విత్తం నాని, కడవుల రజనీ కుమార్, పి నాని, దుర్గారావు, నామా ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి ముస్లింలు

మండలంలోని ప్రక్కిలంక గ్రామంలో శుక్రవారం 40 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. సర్పంచ్ యాళ్ల స్వప్న, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకుడు యాళ్ల బాబూరావు ఆధ్వర్యంలో యువకులు, ముస్లింలు కలసి 40 మంది ఆ పార్టీలో చేరారు. వారికి వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి సమత్ బాషా , మండల ముస్లిం సెల్ అధ్యక్షుడితో కలిసి షేక్ సర్దార్, అన్వర్, జిలాని, షేక్ అలీ అహ్మద్, కరీం, అబ్దుల్లా, మునీర్, ముజాహిన్, మహబూబ్ జానీ తదితరులు ఉన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్



ఉండ్రాజవరం మండలం కాల్దారిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



దేవరపల్లిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ దుర్గారావు, వైఎస్సార్ సీపీ శ్రేణులు

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని, దళిత బాంధవుడి జయంతి

కొవ్వూరు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ జయంతి సందర్భంగా పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి తలారి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రాజీవ్‌కృష్ణ, మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారిలతో కలసి కేక్ కట్ చేశారు. అంతకుముందు కొవ్వూరు మెయిన్ రోడ్డులోని, మెరక వీధిలోని జగజ్జీవన్‌రామ్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, పార్టీ అధికార ప్రతినిధి గంధం శేషసాయి, నాయకులు కంతమణి రమేష్, ఉప్పులూరి సూరిబాబు, ముళ్లపూడి కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు: భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ చిరస్మరణీయుడని ఎమ్మెల్యే అభ్యర్థి జి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. పట్టణంలోని సుబ్బరాజుపేటలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దళిత బాంధవుడు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గండి కృపానందం, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, సింగవరం సొసైటీ అధ్యక్షుడు పెన్మత్స చందు, కౌన్సిలర్లు దాకే అనిల్‌కుమార్, పిట్టా పద్మావతి, గోపిరెడ్డి శ్రీనివాస్, ఉసురుమర్తి జాన్‌బాబు, కోఆప్షన్ సభ్యులు దిరిసిన రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు మండలంలో..

నిడదవోలు రూరల్: సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహానీయుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని సింగవరం, కోరుమామిడి, సమిశ్రగూడెం, తాడిమళ్ల, డి.ముప్పవరం, రావిమెట్ల గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సింగవరం కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కోరిపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్‌రామ్ నూతన విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. కేఎన్‌పీఎస్ జిల్లా కార్యదర్శి గెడ్డం రవీంద్రబాబు, సర్పంచ్ గుత్తుల నాగలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు ఆత్రేయపురం రాజారావు, బాబు జగ్జీవన్‌రామ్ యువజన సేవా సంఘం అధ్యక్షుడు నేకూరి ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు. సమిశ్రగూడెంలోని అరుంధతి పేటలో నిర్వహించి వేడుకల్లో వైఎస్సార్ సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, స్థానిక నాయకులు ముప్పిడి నరసింహమూర్తి పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో బాబూ జగ్జీవన్‌రామ్ సేవా సమితి, యువజన సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఉండ్రాజవరం: మండలంలోని కాల్దారిలోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెట్టే నవీన్, సొసైటీ అధ్యక్షుడు అబ్బిన రాంబాబు, అబ్బిన రాము, గుణం రవికుమార్, మద్దిపాటి రామకృష్ణ, నిచ్చెనకోళ్ల చిన్న, చెట్టే ఇసాక్, బొందల మహాలక్ష్ముడు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఉండ్రాజవరం, వేలివెన్ను, పాలంగి గ్రామాల్లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చాగల్లు: జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. చాగల్లులోని అరుంధతీ పేటలో ఆరుంధతీ యువజన సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో జగ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్. ముప్పవరంలో సర్పంచ్ ముప్పిడి మహాలక్ష్మి, ఊనగట్లలో వైఎస్సార్ సీపీ నాయకులు మెరిపో సూర్యచంద్రం తదితరులు దళిత బాంధవుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే చిక్కాల, కలవలపల్లి , గౌరిపల్లి, మీనానగరం, బ్రాహ్మణగూడెంలో, దారవరం, కుంకుడుమిల్లి, మల్లవరం గ్రామాల్లోనూ ఆరుంధతీ యువజన సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్ జయంతి వేడుకలు నిర్వహించారు.



కోరిపల్లిలో జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దళిత నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు

దేవరపల్లి: స్థానిక దళితవాడ కమ్యూనిటీ భవనం వద్ద గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంపీపీ కేవీకే దుర్గారావు, సర్పంచ్ కడిమి వీరకుమారి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల సేవాదళ్ చైర్మన్ మాధవరపు వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దుగ్గిన గంగాధర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కడిమి రాజు, సర్పంచ్ బొంతా నాగమణి, పలువురు నాయకులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

గోపాలపురం: ఉప్పరగూడెం, గుడ్డిగూడెం, దొండపూడి, కొవ్వూరుపా డు, చిట్యాల తదితర గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ విగ్రహాలను దళిత నేతలు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గోపాలపురం సొసైటీ చైర్మన్ కూసం రామమోహన్‌రెడ్డి, రాపాక ఫణికిషోర్, వింజమూరి సుబ్బా రా వు, ముల్లంగి శ్యామ్ సుందర్‌రెడ్డి, గెల్లా వెంకట శ్రీను, తానేటి వీ రరాఘవులు, వెంకటేశ్వరరావు బాబూ జగ్జీన్‌రామ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు